


తెల్ల తెల్లగా తెల్లవారుతోంటే, చిరంజీవి వెళ్ళి తండ్రిని కుదిపి లేపాడు "లె లె! నాన్నా! అప్పుడే అరు దాటిపోతున్నాది! నువ్వు తెమిలీ వెళ్ళేసరికి కంట్రాక్టరుగారు ఇంట్లో వుంటారో? వుండరో?"

రెండు చేతుల్తో తట్టి కదిపాడాయన్ని

"చాల్లే నాన్నా నిద్ర ఇంకో రాత్రి పది గంటలకి పడుకున్నావు గద? ఎనిమిది గంటలు చాలదా? లేలే!"

గట్టిగా మూలిగి, గభాల్మని లేచిపోయాడు శేషాద్రి

"ఏవిట్రా నీ గోలా?" అని నాలుగు ప్రక్కలకీ చూసి, వులిక్కిపడి "ఆఁ ఆఁ అన్నట్టూ నేనివాళ అక్కడికెళ్ళాల గదూ? అవునవును " అంటూ మంచం మించి లేచిపోయాడు

చిరంజీవి విడిచిపెట్టలేదు తన ధోరణిని

"తొరగా ముఖం కడుక్కునీ, స్నానం చెయ్యి! నీకు నిన్నంతా నేనేం చెప్పేన్నాన్నా? అప్పుడే మరిచిపోయేవా? నా ఖర్మం అంతా అసలు!" తండ్రి బ్రష్, నాలిక బద్దా, తువ్వాలూ పట్టుకుని ఆయనకందించాడు "అబ్బ! వెడతాన్లేరా! త్వరగానే వెడతాలే! అలా నా ప్రాణాన్ని వేపుకు తింటావేంటి? వెధవ తొందరా- నువ్వూను!"

శేషాద్రి బాత్రూంలోంచి వచ్చి పంచె, చొక్కా ధరించి, కళ్ళజోడు తీసుకొంటుంటే, పట్టు తప్పి కింద పడిందది "అయ్యయ్యో! ఎంత పనయిందీ?" అంటూంటే, చిరంజీవి తీసి చూసి "ఫర్వాలేదులే! విరగలేదులే! బీటేసిందంతే! ఇంద! ఇప్పుడది విరిగితే నాకు చావు! నీ ప్రయాణం కాస్తా ఆగిపోతుంది!" మూలిగాడు కళ్ళజోడిస్తూ

"ఒరే, నువ్వు నాతో రాకూడదురా! సాయంగా వుంటావు! నాకివాళేవిటో చేతులు ఒళ్ళూ కొంచెం ఒణుకుతున్నాయి" అన్నాడు శేషాద్రి చెప్పులేసుకుంటూ

"నాఖర్మ అంతా అసలు! నా పని మీదెళ్ళే వేళకే నీకు ఒణుకూ, నీర్సమూ అన్నీ రావాలా?"

"సర్లే! వెధవ మాటలూ నువ్వూనూ! ఇంట్లోనయినా వుండు! ఆ పంటా, అదీ చూడు! మీ అమ్మ నీ చిన్నప్పుడు పోవడం, నీకు ముందూ వెనకా ఎవరూ పుట్టక పోవడంతో, నీకు మరీ గారాబం చేసేన్నేను! నాలుగు తంతూ పెంచితే, ఇలా తయారవవు " చివరి మాటలు గొణుగుతూ వీధిలోకి నడిచాడు శేషాద్రి

నాలుగడుగులు నడిచి వెనక్కి వచ్చి సావిట్లో గోడ వార నుంచిన గొడుగు తీసి పట్టుకుని వెళ్ళాడు రిటైరయిం దగ్గర్నుంచీ ఈ గొడుగు బయటికెడ్తే అటు ఎండా, వాననించి, ఇటు కుక్కల బార్నుంచీ వూతగానూ పనికి వస్తున్నాది!

స్టేట్ గవర్నమెంట్ వుద్యోగం, గుమాస్తాగా చేసి రిటైరయినపుడు ఈ గొడుగు, ఒక ఫ్లాస్కూ బహుమతులుగా ఇచ్చారు సహోద్యోగులు! ఫ్లాస్కు కాఫీ తాగడానికీ, ఇది బయటికీ!

పెన్షను తనకీ, కొడుక్కీ ప్రస్తుతానికి సరిపోతున్నది ఇల్లు సొంతానిది! తన తండ్రి కట్టించి పడేశాడు ఆయన ధర్మమా అని!

ఏదో ఆ వుద్యోగం కాస్తా చిరంజీవి అంది పుచ్చుకున్నాడా? ఇంక ఫర్వాలేదు తమకి. ఆ ఆశతో నే కంట్రాక్టరు దగ్గరికి పరిగెత్తుతున్నాడిప్పుడు చిరంజీవి బి కాం ఫస్టు క్లాసే గానీ, బొత్తిగా మాట తీరు తెలీదు!


కాలేజీలో కూడా ఇలాగే వాగి, వాడి స్నేహితుల దృష్టిలో చులకనయ్యాడు! రఘూ, డేవిడ్, గోపీ చిరంజీవిని వేళాకోళం చేస్తూ, ఆటపట్టిస్తూంటారెప్పుడూ! "ఒరే చిరంజీవీ! ఏదిరా నీ ఖర్మం?" అని ఒకరూ, "ఎక్కడుందో చూపించరా?" అని ఇంకోరూ!

నవ్వుకుంటూ, గొడుగు విప్పుదునా? వద్దా? అని చూశాడు శేషాద్రి 'ఎండ పెద్దగా లేదివాళ! అయితే కర్ర కింద పనికొస్తుందిలే" అని సిద్ధంగా పట్టుకున్నాడు తోవలో వీధి కుక్కలెక్కువ. ముసలాళ్ళంటే వాటిక్కూడా చులకన కాబోలనుకున్నాడు శేషాద్రి. ఒక కుక్క కాలికడ్డం పడితే, గొడుగు చివర్తో అదిలించాడు అది దూరంగా పోయింది

శేషాద్రి నడకవేగాన్ని పెంచాడు వెధవది! అరవయ్యోపడిలో పడితే చూపు మందగిస్తుంది! నడక మందగిస్తుంది! అవయవాలన్నీ ఎలా అభివృద్ధి పొందుతాయో? అలాగే క్షీణించిపోతాయి! పసివాడు మళ్ళా పసివాడుగానే మిగిలిపోతాడు!

అదిగదిగో! అమ్మయ్యా! కంట్రాక్ట రిల్లొచ్చే సిందిరాబాబూ! అనుకుని అతను ఉత్సాహంగా వెళ్ళాడు గబగబా

పెద్ద మేడ! జేగురు రంగుది చుట్టూ విశాలమైన గోడ, పెద్ద ఇనప గేటు వాళ్ళకి కుక్క లేదు తనకి తెల్సినంతవరకూ తన కెప్పుడూ ఈ కుక్క భయం వుంది వెధవది కరి చిందంటే, పొట్టమీద బొలెడింజీషన్లు పుచ్చుకోవాలి రోజూ! యమబాధ!



కుక్క కరిచిన బాధా! ఇంజీపన్న బాధానూ!

"ఎవరు కావాల?" శేషాద్రి విసుక్కుంటూ అటుచూశాడు.

గేటుదగ్గర వాచ్‌మేన్ ఈమధ్య దిగేదేవిటి చెప్మా? ఆమద్య తను వచ్చినపుడెవడూలేడే! అనుకున్నాడు.

"కంట్రాక్టరుగారు! సత్తిబాబుగారు కావాలి" చెప్పాడు చిరాగ్గా

"ఉండండి! చెబుతాను! మీ పేరు చెప్పండి."

## శీల జగన్నాథరావు

ఆమాటకి శేషాద్రికి మరింత కోపం వచ్చింది నిగ్రహించుకున్నాడు

విష్ణుమూర్తి అంతవాడికీ ద్వారపాలకుల్నించే అవతారాలు కూడా ఎత్తాల్సివచ్చింది!

తన పేరు చెప్పాడు ద్వారపాలకుడితో

అతగాడు లోపలికెళ్ళొచ్చి 'ఎళ్ళండి" అంటే శేషాద్రి గబగబా లోనికి నడిచాడు

ముందరి అయిదు మెట్లెక్కి, ఆ తర్వాతొచ్చే అరుగుదాటి, ఆ పిమ్మట విశాలమైన హాలులో కడుగేసేస రికక్కడవున్న సత్తిబాబు గంభీరంగా "నువ్వా శేషాద్రీ! రా! అలా కూచో కూచో! ఏవిటి విశేషాలు? అన్నాడు నవ్వి

'అమ్మయ్యా' అనుకున్నాడు శేషాద్రి

ఒక నాలుగేళ్ళక్రితం తనీ సత్తిబాబు దగ్గర పార్టుటైము జాబుకింద, రోజూ గంటన్నరసే పతని కంట్రాక్టు వ్యవహారాలు, ఆ లెక్కలవీ చూడడం, రోజూ సాయంత్రం ఆరున్నర నెంచి ఎనిమిద్దాకా వాళాని క్కారోజులు చేసేడు!

' సత్తిబాబు తనకి పది సంవత్సరాల నెంచీ బాగా తెలుసును

అతని తండ్రీ తెలుసును! అతనూ ఇళ్ళ కంట్రాక్టరే! అందరికీ రకరకాలిళ్ళు కట్టించి, తనకీ మంచిరకం ఇల్లు ఒకటో రకం మేడ కట్టించుకున్నాడు! ఈ సత్తిబాబు తనకంటే ఏడేళ్ళ చిన్నవాడు.

సత్తిబాబు దగ్గర తను ఎన్నేళ్ళు పార్ట్‌టైమ్ జాబ్ చేసేడు చెప్మా! ఆలోచించాడు శేషాద్రి దగ్గిరదగ్గర ఆరేళ్ళనా చేసివుంటాడవునవును.

'ఏవిటి శేషాద్రి? మాట్లాడ్డంలేదు? ఏవిటాలో చన్లో వున్నావ్?" అన్నాడు సత్తిబాబు ఒరే చిన్నా పని కుర్రాణ్ణి కేకేశాడతను

టీలు రెండు తే!

"ఇప్పు డేందుకుసార్! ఏం వద్దు

'అదేంమాట? ఆఁ చెప్పు? ఏవిటి సంగతి? బావున్నావా? ఇంకచెయ్యలేనంటూ నాదగ్గర మానేసేవు పని! మళ్ళా చేస్తానంటావేవిటి?"

అని నవ్వాడు సత్తిబాబు

శేషాద్రి తలాడించాడు 'అబ్బెబ్బే! నేనింక చెయ్యలేనండి! నా వయసు పైబడ్తోంది! ఓపిక లేదింక! మావాడో డున్నాడుగదా? చిరంజీవి అనీ బి కాం ఫస్టుక్లాసులో పేసయ్యేడు. చాలా తెలివయిన కుర్రవాడు వాడికేదయినా ఉద్యోగం వేయించుతారనీ 'అని ఆగాడు

"ఏవిటి? నేనా?'

తమకి తెలీనివాళ్ళెవర్సార్? పెద్దపెద్దవాళ్ళంతా తమకి ఫోన్లమీదా, ఉత్తరాలమీదా పలుకుతారు!

టీలు వచ్చేయి శేషాద్రి టీ తీస్కుని తాగి ఖాళీ కప్పు కిందపెట్టాడు

సత్తిబాబు చిన్నాని కేకేసి, కప్పులు తీసుకు వెళ్ళమన్నాడు

'ఒరే! నా గెడ్డం సామానుతే!

తర్వాత అతను శేషాద్రిని మాట్లాడమని చెబుతూ, గెడ్డానికి సబ్బుపట్టించుకోసాగాడు తాపీగా

శేషాద్రికి విసుగేస్తోంది

ఇంకేవిటి తను మాట్లాడతాడు? మాట్లాడేదేదో ముందే మాట్లాడేశాడుగదా?!

వూఁ. చెప్పు శేషాద్రీ! ఏవిటి సంగతులు? ఎలావుంది వూరు మనది? నిద్రపోతోందా? మేలుకుందా? నవ్వాడతను రేజరుతో ఒక చెంపని గీస్తూ

శేషాద్రి ఎప్పుడూ వూరు సంగతి అంతగా ఆలోచించలేదు

ఎవరి తాపత్రయం వారిది! తడుముకుందామనుకునేవాళ్ళే అందరూ అయితే, ఇంక వాళ్ళ గురించీ, వాళ్ళ దిగువనున్నవాళ్ళగురించీ! వూరు గురించీ చెప్పేదేవిటింక?

ఏదో ఈ సత్తిబాబు తనకి బాగా పరిచయస్థుడు గదా! తనకో మారవకాశం ఇచ్చాడుగదా, పనికి? అనీ తన కొడుక్కి అలాగే ఏదో మార్గం చూపిస్తాడనీ ఒచ్చాడతను"

"నువ్వు చెప్పడంలేదేమీ!' అన్నాడు సత్తిబాబు, తువాల చివర్తో గెడ్డాన్ని తుడుస్తూ

ఏవుందిలెండి చెప్పడానికి? అన్నాడు శేషాద్రి

గోడమీది గడియారం కొత్తగా, నిగనిగా మెరుస్తోంది! పెద్దముల్లు తాపీగా తిరగదు! చిన్నముల్లు నింపాదిగానే కాలాన్ని నెడ్తోంది! వాటిని చూస్తూ తనొచ్చి గంటసేపయిందా? అనుకున్నాడు శేషాద్రి ఆశ్చర్యంతో!

అంతలో ఎవరో ఇద్దరు పెద్దమనుషులొచ్చి సోఫామీద కూచున్నారు నమస్కారం సార్! మనం ఎడదాఁవా? ఏవిటింకా మీరు తెవల్లేదా? బేగా



తెచ్చిరండి!" అన్నారు వాళ్ళు.

ఒరే చిన్నా! రెండు టీ లట్రారా బేగా రావాల!" అన్నాడు సత్తిబాబు చిన్నా రెండే నిమషాల్లో రెండు టీలు తీసుకువచ్చి వాళ్ళిద్దరికీ ఇచ్చాడు

' ఆఁ మరయితే నేను స్నానానికెళ్ళున్నాను కూమంటావా? నేను అరిజెంటి పనిమీదెళ్ళిపోతా నింకో పది నిమషాల్లో అవతలికి! మావోళ్ళు వచ్చే సేరుకూడా! అన్నాడు సత్తిబాబు శేషాద్రితో

శేషాద్రికి గొంతు తడారిపోతున్నాది

మా కుర్రాడి పనిమీద వచ్చేననీ తమకిందాకే చెప్పేను అన్నాడు

'ఏవిటి అయితే? బీకామా? క్లాసా?" నవ్వాడతను

ఎమ్మేలున్నాయి! క్లాసుల్లో! మేలిమి బంగారం లాంటి మెరిట్లతో!" అని మళ్ళీనవ్వాడు

తవ రో వుత్తరమ్ముక్కిస్తే " అని ఆగాడు శేషాద్రి

సత్తిబాబు ఆపాటికి స్నానానికెళ్ళిపోయాడా మాట వినిపించుకోకుండా విన్నాడా? వినలేదా? అనుకున్నాడు శేషాద్రి

తను వుండాలా? వెళ్ళిపోవాలా?

శేషాద్రి వెళ్ళలేదు వెళ్ళిపోతే ఎవరికి నష్టం? మరోమారు చెప్పచూడాలి!

గడియారాన్నీ, గదినీ చూస్తూ కూచున్నాడు

ఆ ఇద్దరు పెద్దలూ ఖరీదయిన వాసనేస్తున్నారు! జుత్తులు నల్లగా నిగనిగా గుమ్మంటున్నాయి, తెల్లటి పాల మీగడల్లాంటి టెరీకాటను బట్టలు సెంటు గుబాళిస్తున్నాయ్! వాళ్ళిద్దరూ బహుశా పెద్ద హోదా, అంతస్థూ గలవాళ్ళయ్యివుంటారను కుంటుంటే, శేషాద్రికి చప్పున ఒక ఆలోచన వచ్చింది వీళ్ళలో ఎవరికయినా, తన కొడుక్కి వుద్యోగం వేయించగలిగే స్థోమత వుందేమో?!!

అతనా ఆలోచనతో నిటారుగా కూచున్నాడు సోఫాలో

'నవస్కారం" అన్నాడు వాళ్ళతో

ఇద్దరూ అదోలా చూస్తూ "ఆయ నవస్కారం" అని నవ్వారు

'నేను మా అబ్బాయి వుద్యోగం పనిమీదొచ్చేనండి! వుత్తరమ్ముక్క వుంటేగానీ ఈ కాలం వుద్యోగం రావడం మహాకష్టం సార్ " అన్నాడు శేషాద్రి.

నిజఁవే అన్నాడాయన

"తవరేం చేస్తుంటారు?"

నేనా? నేను పుగాకు వర్తకం ఈయనేఁవో మా తమ్ముడు నాకు వర్తకంలోనే చేదోడుగా వుంటున్నాడు

ఆపైన శేషాద్రి ఇంక తన వుద్యోగపు వుత్సాహం మీద ఇన్ని నీళ్ళు చల్లేసుకున్నాడు

సత్తిబాబు రెడీ అయిపోయి వచ్చేశాడా గదిలోకి!

'ఉన్నావా శేషాద్రీ ' అన్నాడునవ్వుతూ

'నేను వెళ్తున్నాను బయటికి! అలా దోవలో నిన్ను దించేస్తాను! మాతో కారెక్కు" అని చెప్పి, "పదండి పదండి!" అని వాచీ చూసుకున్నాడతను

శేషాద్రి నీర్సంతో సోఫాలోంచి లేచి నడిచాడు.

"లేదక్కర్లేదు! నే నెళ్ళిపోతా లెండి!' చెప్పాడు

"ఫర్వాలేదయ్యా! దో వేగదా? రా రా!

కారెక్కిందాకా సత్తిబాబు వూర్కోలేదు శేషాద్రి కార్లో సర్దుకుని కూచున్నాక కారు బయల్దేరింది

నాలుగు రోడ్లు దాటాక, కారాపాడు సత్తిబాబు వాళ్ళకి చెప్పి

"వుంటానయ్యా శేషాద్రి! నువ్వుండు!'

'మా వాడి సంగతి! తవరో వుత్తరమ్ముక్కిస్తే . .'

సత్తిబాబు కారు లోంచి, రోడ్డు మీది కటూ ఇటూ చూశాడు

అతని మొహంలో రంగుల్ని గమనించాడు శేషాద్రి

అయినా తనది అవసరం! తప్పదు!!

కారు రివ్వున సాగిపోయింది!

అదేవిటి? ఏమీ చెప్పకుండానే వెళ్ళి పోయాడేవిటి?

ఆ మౌనానికి అర్థం?? మళ్ళీ రమ్మనా? వద్దనా? ఇష్టం లేకపోతే ఆ మాట చెప్పేయడా? అవును చెపుతాడు!

అయినా అతని పనిమీదతను చాలా అర్జెంటుగా వున్నపుడు తనొస్తే ఎలా? మరోసారి రావాలి!! ఈసారయినా అతను ప్రశాంతంగా, తీరుబడిగ


ఇంటింటి పత్రిక ''ఇంతుల'' పత్రిక

ఆంధ్రపత్రిక వారి అందాల పక్షపత్రిక

ఇంటిల్లిపాదికి ఆనందాన్నిచ్చే

సచిత్ర పక్షపత్రిక ఏది?—




ఇంకేది? కలువబాల

వివరాలకు 'ఆంధ్రపత్రిక' గాంధీనగర్, విజయవాడ-3కి వ్రాయండి!

వుండాలి" అనుకున్నాడు శేషాద్రి

* * * * * *

చిరంజీవి తెయ్యిమని గెంతాడు. 'నే నను కొంటూనే వున్నా నివాళ పని అవదనీ" అంతా నా ఖర్మ! ఖర్మ!'

"వూర్కోరా! తెల్లారే నువ్వు మొద లెట్టావు! కంట్రాక్టరు వుండడంటూ పాట పాడేవు! ఎందుకా వెనక పాట? ఎప్పుడూ అలా వెనక పాట పాడకు" తెల్సిందా?'

ఇద్దరూ కాస్సేపు వాదించు కున్నారు శేషాద్రి తనే ఆవేశాన్ని అణచుకుని వెళ్ళి పడుకున్నాడు "ఎన్నాళ్ళు నీ పెన్షనుతో నన్ను తిన మంటావు? నేనేమో ఇద్దరి మంచి కోరీ చెప్తే, నాదే తప్పంటావ్! కాస్త ముందే వెళ్తే ఏం? నా కోసం ఆ మాత్రం కష్టపడ కూడదా? రేపు నేను సంపాదిస్తే, నీ క్కాక పోతే వూరి వాళ్ళకి పెడతా నేవిటి?' కొడుకు మాటల తడి చెవుల్లో జోరీగల్లా రొద రొద పెడ్తూనే వున్నయ్

నాలుగు రోజులు గడిచేక, ఆ రోజు పంచాంగం చూసి, వారం, తిథీ మంచివి ఎంచుకునీ, శేషాద్రి కంట్రాక్ట రింటికి మళ్ళా వెళ్ళాడు ఈ సారి మరో గంట ముందే, తెల్లవారుతో నే వెళ్ళాడతను ఆసరి కింకా సత్తిబాబు నిద్ర లేవలేదని చెప్పా రింటిలో హాలులో కూచున్నాడు శేషాద్రి

వుదయం గాలి చల్ల చల్లగా వస్తోం దఘతల్పించీ, వాళ్ళ పెద్ద పెద్ద కిటికీల గుండా ఇంటిలోకి, లేత ఎండ కిరణాలు వెచ్చగా పడి తాకు తున్నయ్ పని మనిషి గదులు వూడుస్తూంటే, శేషాద్రి ఆ హాలు లోంచి బైట అరుగు మీది కెళ్ళాడు డ్రయివరు కారు శుభ్రంగా తుడుస్తున్నా డప్పుడే! వులిక్కి పడ్డాడు శేషాద్రి. అంటే ఈ రోజూ కంట్రాక్టరు వేగిరమే బైటి కెళతా డన్నమాట!

పక్క గదిలోంచీ గురక పెద్దగా వినిపిస్తోంది! అది కంట్రాక్టరు గురకో శేషాద్రికి తెలుసు ఆ గురక. అది భుక్తాయాసం గురకో! సత్తిబాబు భోజన ప్రియుడు! శుభ్రంగా మూడు కూరలూ, రెండు పచ్చళ్ళూ, పులుసూ, స్వీట్లూ, పళ్ళూ అన్నీ పెట్టుకునీ భోజనం కావిస్తా డతను తను ఈ ఇంటిలో, అతడికి పార్టు టైం వర్కు చేసినపుడు, రెండు సార్లు తననీ భోజనం చేయమని వుంచేసాడు! అహా! అదీ నిండు భోజనం అంటే! కంట్రాక్టరుకీ, తనకీ ఒకటేనా? ఎన్నేళ్ళు, ఎన్ని సిమెంటు బస్తాలు, ఎన్ని నోట్ల కట్టలుకి అటువంటి అనుభవం లభ్యం అవు తుంది?"

శేషాద్రి నిట్టూర్చి, సోఫాలో ఇబ్బందిగా కదిలాడు సత్తిబాబు హాలులోకి ఆవులిస్తూ వచ్చి చూసి, "నువ్వా, శేషాద్రీ? బావున్నావా? ఏవిటి సంగతి? కూచో! వస్తాను' అంటూ లోపలి కెళ్ళాడు

మర్యాదా అతని నోట్లో వుంటుంది! మంచి నాలిక మీద నాట్యం ఆడుతుంది! మనసు మాత్రం మహా వ్యవహారికంగా వుంటుందదే ఇబ్బందతన్తో!

కాస్సేపయ్యేక, సత్తిబాబు వచ్చాడు

వులిక్కిపడ్డాడు శేషాద్రి అదేవి టప్పుడే ఇతను తయారయి పోయే దేవిటి? అనుకున్నాడు సత్తిబాబు పాంటూ, షర్టూ వేసుకుని, తల నీటుగా దువ్వు కున్నాడు!

శేషాద్రి ఇంక తాత్సారం చేయలేదు గబగబా, సార్! తవరు తలచుకుంటే ఏ వుపకారం అయినా నా కోసం చేయగలరు! నేను తవక్కొత్త ఏమీకాదు! నా కొడుక్కి మీరో కాయితం, రికమెండ్ చేస్తూ, మీ మాటగా, జాబ్ ఇప్పించమన్రాసిస్తే, వెంటనే వుద్యోగం వస్తుందా విషయం నాకు తెల్సును! కాదనకండి ప్లీజ్! రాసివ్వండి!" అని చెప్పాడు.

గదిలో కాస్సేపు నిశ్శబ్దం నిలబడింది

సత్తిబాబు ఆవులించి "వుత్తరమా? నా వుత్తరం అంటే మాటలనుకున్నావా శేషాద్రీ? నేను సాధార ణంగా ఎవరికీ యిలా వుత్తరాలాసీ ఇవ్వనయ్యా!' అన్నాడు

ఆ మాటకి శేషాద్రి అవాక్కయిపోయాడు.

"డ్రయివర్!" కేకవేశాడు సత్తిబాబు.

"సార్! కార్రెడీసార్!" చెప్పాడు డ్రయివరువచ్చి.

అంటే... అంటే.... తను.... తను సాధారణమైన మనిషా? అతడి దృష్టిలో? శేషాద్రి ఆ నిజాన్ని మింగుకుందికి అవస్థపడ్డాడు

'నేనెప్పుడూ తమర్ని ఎలాంటి సహాయాన్నీ అడగ లేదు సార్" నిజంగా ఈ వుపకారం తమరు నాకు చేస్తారన్న నమ్మకంతోనే రెండుమార్లు మీ యింటికి వచ్చాన్నేను" మీరేమో " ఆగాడు శేషాద్రి

"నిజవేనయ్యా! నీ పరిస్థితి నేను గ్రహించేను కాని నా పరిస్థితీ నువ్వు తెల్సుకోవాల! నేను ఒక పద్ధతి క్కట్టుబడిపోయేను! అది దాటిరాలేనది నావీకి నెస్సు! ఎంతో పెద్దమనిషి అవసరం అయితే తప్ప, నేను వుత్తరం ఇవ్వను' అని చెప్పి తొందరగా వెళ్ళి కార్లో కూచున్నాడు

వాళ్ళపనివాడు చిన్నా వచ్చాడు శేషాద్రి దగ్గరగా

"సార్! అయ్యగారి వుత్తరానికి శానా పెద్ద ఖరీదున్నాది సార్! ఆ ఇసయం నాకు తెలుసును! పదమూడేళ్ళకాడినించి ఈ ఇంట్లో పనిచేస్తున్నాను! ఆయన కాయితం ఇస్తే బదులుగా కట్టల్రాలాత్తయ్" లేదా ఖరీదైన బహుమానాలేనా రాలాత్తయ్! తవరి కా స్తోమతలేనపు డిబ్బంది పెట్టడం ఎందుకని కాబోలు, మీ మంచినికోరే వుత్తరం ఇవ్వలేననేసేరయ్యగారు "

శేషాద్రి విచారంతో నాకుమాత్రం ఆ సంగతి తెలీదేవిటయ్యా?" అన్నాడు

"తెల్సా? తెలిస్తే ఎందుకుసార్ మీ కీ తాపత్రయం

## మింగుడు పడని శృంగార నవల


స్పెయిన్‌కు చెందిన థామస్ హవెడో అనే రచయిత ఒక పచ్చి శృంగార నవల రాశాడు ఆ నవలలోని 'పచ్చి'దనానికి ఓర్వలేక స్పెయిన్ అధికారులు ఆ పుస్తకాన్ని నిషేధించారు కేసు కోర్టులో నడచింది కోర్టువారు రచయితకు ఒక వింత శిక్ష విధించారు అదేమిటంటే, అతను రాసిన నవల్లోని పేజీ ఒక్కొక్కదాన్ని ఒకేసారి నమిలి మింగాలి!

దీని కోసం నడి వీధిలో పెద్ద వేదిక తయారు చేశారు ఆ నగర మేయరు శృంగార నవల కాపీ ఒకటి తెచ్చి, పేజీలను విడదీసాడు ఒక్కొక్క పేజీని నీళ్ళతో తడిపి వుండ చుట్టి ఆ రచయితకు అందించారు పాపం అతగాడు ఒక్కొక్కటీ అందుకుంటూ నమిలి మింగసాగాడు ఆ రోజుకి సగం పేజీలు మింగగలిగాడు మరుసటి రోజు అతను మింగటానికి చాలా అవస్థపడుతుంటే, కాస్త నిమ్మకాయ, జామ్ కలిపి తినటానికి అనుమతించారు మింగిన పేజీలన్నీ పూర్తిగా జీర్ణం అవటానికి డాక్టర్లు ప్రత్యేకమైన మాత్రలు ఇచ్చారు ఇట్లా మిగతా సగం పుస్తకం మింగటానికి రెండ్రోజులు పట్టింది

పాపం ఆ రచయిత మళ్ళీ నవల కాదు కదా ఒక్క మాట కూడా కాగితం మీద రాయలేదు అయితేనేం, అతను రాసిన ఆ శృంగార నవల రహస్యంగా ఎన్నో కాపీలు అమ్ముడుపోయింది ఆ డబ్బుతో అతను పొలాలు కొనుక్కొని, దానిమీద వచ్చిన ఆదాయంతో హాయిగా బ్రతికాడు

తమకి మింగుడు పడని నవలని రచయిత చేత మింగించడం ఎంతవరకు సమంజసం అన్నది ఎవరికి వారు ఆలోచించాల్సిందే

- బాబు



# సౌందర్యదీపం

చల్లా ఝాన్సీరాణి



## కళ్ళు

మీ కనులకి మాటలొచ్చా....?

వస్తాయి . మీ కళ్ళకే కాదు ఎవరి కళ్ళకైనా మాటలొస్తాయి "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అనే సూక్తిని అందరూ ఒప్పుకుంటారు అలాగే ముఖానికి కళ్లే అందం అనే విషయం అందరికీ తెలుసు

ఎందుకంటే మనోభావాల్ని, హృదయానుభూతుల్ని స్పష్టంగా ప్రకటించగలిగే శక్తి మన శరీరంలో కేవలం ఒకే ఒక భాగానికుంది అవే- కళ్ళు

ఇలా శరీరావయవాలన్నిటిలోకి ఎంతో ప్రాముఖ్యతని సంతరించుకున్న-కళ్ళని గురించి ఆలోచించే వాళ్ళూ- జాగ్రత్త తీసుకొనేవాళ్ళూ చాలా తక్కువ

మీ కళ్ళు అందంగా - ఆకర్షణీయంగా, మెరుస్తున్నాయి అంటే మీరు శారీరకంగానూ-మానసికంగానూ ఆరోగ్యంగా ఉన్నారని అర్థం

కళ్ల మంటలు- మడతలు- కళ్ల చుట్టూ నల్లని వలయాలులాంటి సమస్యలు నిత్యం మనం ఎదుర్కొంటూనే ఉంటాం వీటికి కారణాలు అనేకం.

### నిద్రలేకపోవడం

నిద్ర ఎక్కువయినా తక్కువయినా కళ్ళు తమ సహజమైన కాంతిని కోల్పోతాయి కనుక క్రమబద్ధమైన నిద్ర చాలా అవసరం. అలాగే వయస్సుని బట్టి కూడా నిద్రపోయే వ్యవధి మారుతూ ఉంటుంది

అసలు నిద్ర అనే దానికి నిర్దుష్టమైన నిర్వచనమంటూ ఏదీ లేదు. కానీ- మనస్సుకీ శరీరానికీ చేతనావస్థ ద్వారా విశ్రాంతి కలిగించడాన్నే 'నిద్ర' అని చెప్పుకోవచ్చు

### చదవడం

అతి ఎక్కువ కాంతిలోనూ- అతి తక్కువ కాంతిలోనూ చదవడం కళ్ళకి ప్రమాదం.- అలాగే బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణం చేస్తూ రోడ్డు మీద నడుస్తూ చదవడం కళ్ళకి హానికరం.

కార్లో- రైల్లో ప్రయాణం చేసేటప్పుడు కూడా సాధ్యమైనంత వరకూ చదవక పోవడం మంచిది. పుస్తకాన్ని కళ్ళకి మరీ దగ్గరగా వుంచుకుని చదవకూడదు కంటికీ పుస్తకానికీ మధ్య కనీసం పదంగుళాల దూరమైనా ఉండాలి

### ఆహారలోపం

కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో ఎ. బి. సి విటమిన్లు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. కళ్ళు మిలమిల మెరవడానికీ- రేచీకటి వ్యాధి నివారించటానికీ 'ఎ' విటమిన్ ఎంతో అవసరం.

వెన్న, జున్ను, క్యారెట్, మామిడిపళ్ళు, బొప్పాయి, గుడ్లు, చేపలు, ఆకు కూర్లో 'ఎ' విటమిన్ సమృద్ధిగా ఉంటుంది

పప్పుధాన్యాలు, పాలు, మాంసం, సోయా బీన్స్, గోధుమ, డ్రై ఫ్రూట్స్ లాంటి వాటిలో ఉండే 'బి' విటమిన్ కళ్ల క్రింద ముడతలను పోగొట్టి కంటి చుట్టూ వుండే సున్నితమయిన కండరాలకి బలాన్నిస్తుంది

అలాగే 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే క్యాబేజీ-క్యాలీఫ్లవర్, బీట్‌రూట్, నిమ్మ, బత్తాయి, కమలాలాంటి పుల్లటి పండ్లు కళ్ల అలసటని పోగొట్టి సరికొత్త తేజస్సునిస్తాయి. ఈ మూడు విటమిన్లూ లోపం లేకుండా తీసుకుంటే కళ్ళు ఆరోగ్యంగా వుండి- మీ అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి

### కాలుష్యం

సిటీల్లో ఉండేవాళ్ళకి రోడ్డు మీద వాహనాల పొగ, దుమ్ము, ధూళి ప్రధాన శత్రువులు. అందుకే సిటీల్లో వుండేవాళ్ళు కళ్ల గురించి మరింత శ్రద్ధ తీసుకోవాలి ●

## ఉత్తరం

ఇంకా? ఈ పెద్దవయసులో తెల్లారే బయలుదేరి వచ్చారూ?"

"ఏమోనయ్యా! నే నీయనకి బాగా తెల్సునుగదానీ, ఆ పరిచయంతో ఆమాత్రం ఒక వుత్తరం రాసివ్వరా అనుకున్నాను ..."

చిన్నా అదోలా నవ్వాడు 'సార్' అలాగయితే అయ్యగారూ నాకూ ఒక వుత్తరమ్మక్క రాసివ్వాల సార్! మీకంటే నాకే ఈ ఇంటితో ఎక్కువ సంబంధం వుంది! మా అన్నయ్య గురించి నేనూ ఎన్నిసార్లో చెప్పేన్సార్ అయ్యగారోత్తి! అన్నియ్య బియ్యే పేసయ్యేడు! పేసయ్యా అయిదేళ్ళయింది. ఇప్పటికి ఎంప్లాయిమెంటునించీ కాలూలేదు. చెయ్యీలేదు "

శేషాద్రి మనసు కొంచెం వూరటపొందిందామాటకి.

"ఈమధ్య అన్నియ్య వున్న లొడ్డూలొసుగూ అమ్మేసి, వాయిదాల పద్ధతిమీదా రెండు కుట్టు మిషన్లు తెచ్చి షాపు పెట్టేడ్సార్! మీ దయవల్ల షాపు బాగానే పోతోంది ఆ వుద్యోగం కంటే యిదే నయం సార్!"

శేషాద్రి ఆ కబురు చిరంజీవితో చెప్పాడు. చిరంజీవి తమ ఇంటిలో వున్న కుట్టుమిషన్ మీద బట్టలన్నీ కుట్టడం నేర్చుకున్నాడు.

"కంట్రాక్టరు గారికి ఒక వుత్తరం ఇవ్వడానికి అంత గిరాకీయా?" అని చిరంజీవి కాస్సేపు తండ్రి చెప్పిన విషయం మరోటికూడా శ్రద్ధగా ఆలకించి ఆలోచిసూ ండిపోయాడలా.

* * *

రాఘవులు ఆ షాపు మెట్లెక్కబోతూ, బోర్డువేపు చూసాడు

చిరంజీవి, బి. కామ్, టైలరింగ్‌షాప్" అని వ్రాసి వున్నది!

రాఘవులు చిరంజీవి చదివిన కాలేజీలో ఆఫీసు అటెండరుగ పనిచేశాడు కొంతకాలం ఏవో మాట తేడావచ్చి, ఆ పని వూడిపోయింది రాఘవులు మళ్ళా ఎంతగా ప్రయత్నించినా, ఎక్కడా మరోపని దొరకడంలేదు. తను పౌరుషానికిపోయి వున్న ఆధరువుని పోగొట్టుకున్నాడని విచారించాడు.

చిరంజీవితో రాఘవులికి పరిచయం, చనువూ బాగా వున్నాయి. ఆ చనువుని పురస్కరించుకుని యిపుడతను వచ్చాడు చిరంజీవి వద్దకి

కాస్సేపు ఆమాటా, ఈమాటా అయినాక

'సార్' ఆదాయంలేక నేనూ, మా అమ్మా అవస్థపడుతున్నాం సార్! పొట్టలు నిండాలిగద సార్! మీ రేదో పనిప్పించాలిసార్! నా కీ కుట్టుపన్లో అనుభవం బాగానే వున్నదిసార్' అని చెప్పాడు రాఘవులు

"మా షాపులో చూస్తున్నావుగదా రాఘవులూ! నా కింద యిద్దరున్నారు ఇంతకంటే అవసరంలేదు మాకు చూడు! సెంటర్లో దివ్యా టైలరింగ్‌లో ఒక మనిషి అవసరం అని అతన్నాతో నిన్నే చెప్పాడు ఇదిగో ... "

అంటూ చిరంజీవి, చిన్న తెల్లకాయితం, బాల్‌పెన్ను తీసుకుని గబగబా నాలుగు మాటలు రాసి రాఘవులి కిచ్చాడు

'ఈ ఉత్తరం తీసుకునెళ్ళి దివ్యా టైలరింగ్ ఓనరు స్వామికివ్వు'' నీ కతను తప్పకుండా పనిస్తాడు.

రాఘవులు చిరంజీవిచ్చిన కాయితం తీస్కుని జేబులో పెట్టుకుని అతనికి నమస్కారంపెట్టి కదిలాడు ●